# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 27-05-2025 | పేజీలు : 7


## మోరం దందా.. గుప్త నిధుల వేటా..

- అధికార పార్టీ నాయకులు అక్రమ మొరం దందా...
- మండల కేంద్రంలో కొందరు నేతల ఇష్టారాజ్య ధోరణి..
- అధికారిక... ప్రతిపక్ష... కార్యకర్తల "బుడ్డర్ కాన్" మూలాఖత్ లతో మోరం దందా...


వివరాలు 3లో...







### మామూళ్ల మత్తులో అధికారులు...

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు...

పరకాల/శాయంపేట. మే 26, (ప్రజాజ్యోతి)

అందిన కాడికి దండుకుందాం, అందరం ఒకటై పంచుకుందాం అడిగే వారెవరు, అడిగితే బ్రతికే వారెవరు, అధికారులంతా మనవారే కదా:? అనుకోని యదేచ్చగా కుంటలు, చెరువులు, గుట్టలను చెరబడుతూ రాత్రికి రాత్రే కోట్లు ఘటిస్తూ యదేచ్ఛగా మట్టి తరలిస్తూ అక్రమార్జ దేయంగా మట్టిని తవ్వేస్తున్నారు. సహజ సంపాదన కాపాడవలసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మామూలుగా మత్తులో మునిగిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఘటన శాయంపేట మండలంలోని పలు గ్రామాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాత్రి పగలు తేడా లేకుండా అధికార పార్టీ అండదండలు ఉన్నాయంటూ ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులను కుంటలను గుట్టలను చెరపడుతూ మట్టిని దొంగలిస్తున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మట్టిని దొంగలిస్తున్నారని సమాచారం అధికారులకు చెప్పినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో గ్రామస్తులు అధికారులు మట్టి దొంగలు ఒకటయ్యారు అని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. 100 డయల్ చేసినప్పటికీ గంట దాటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోక పోవడంపై ప్రజల్లో అనుమానాలకు దారితీస్తున్నాయి. ఒకవేళ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చినప్పటికీ చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ం అక్కడున్నటువంటి వెహికల్స్ ను సీజ్ చేయకపోవడంపై ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారులు మామూలకు కక్కుర్తి పడుతున్నారంటూ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుస్తారో లేదు వేచి చూడాల్సి ఉంది.



## మా పంట పొలాలకు దారిని ఇవ్వండి

**జిల్లా గ్రీవెన్స్ లో పిర్యాదు**



**వర్ధన్నపేట , మే 26 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు ఊర చెరువు పారకం పంట పొలాల్లోకి వెళ్లేందుకు నక్షా అనుసరించి దారి నీ ఏర్పాటు చేయండి సర్వే నెంబర్లు.1511,1514,1517,1518,1519,1520 లోని సుమారు 100 ఎకరాల పైన ఉన్న పంట పొలాలకు వెళ్ళే రైతులకు దారి లేక పంట చేను పొలాల పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో ఇల్లంద గ్రామానికి చెందిన రైతు, మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి మరి కొంతమంది రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇచ్చారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ జి . సంధ్యారాణి వెంటనే పంచాయితీ రాజ్ శాఖ ఈ ఈ,వర్ధన్నపేట తహసిల్దార్ కి విచారణ కు ఆదేశించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... గతంలో ఈ దారి వెంబడి కక్కిరాలపల్లి గ్రామం నుండి వర్ధన్నపేటకు కూరగాయలు అమ్ముటకు రైతులు వెళ్లేవారు. రైతులు రెండు ఎడ్లతో నాగలితో వెళ్లే అంత దారి ఉన్నది . రాను రాను రైతులకు దారి లేకుండా చేయడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి దారిని సర్వే చేసి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు దారిని పోయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను రైతులు వేడుకున్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ రైతుల ఆందోళన



**పర్వతగిరి, మే 26 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని బూరుగుమల్ల గ్రామానికి చెందిన రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సకాలంలో కొను గోలు చేయడం లేదని పేర్కొంటూ బూరుగుమల్ల – కల్లెడ ప్రధాన రహదారిపై వడ్ల బస్తాలను వడ్లను కాల్చి ధర్నాకు దిగి ఆందోళన చేశారు.రైతులు మాట్లాడుతూ అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నా అధికారులు కానీ పాలకులు కానీ పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో సకా లంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట 4 నుంచి 5 కిలోల వడ్లను దోచుకుంటున్నారని వారన్నారు. ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ప్రవీణ్ కుమార్ చేరుకుని ధర్నా చేస్తున్న రైతులను శాంతింపజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## జై భీమ్ స్మశాన వాటికలో బోరు వేయించిన కార్పొరేటర్

**వరంగల్ సిటీ, మే 26 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి 32వ డివిజన్ లోని జై భీమ్ స్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ మురళీధర్ రావు ఆదేశానుసారం స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి సోమవారం బోరు వేపించడం జరిగింది. ఈసందర్భంగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి పనుల్లో భాగంగా స్మశాన వాటికలో ప్రాంగణం లోపల స్నానపు గదులు, రూములలో లాకర్లు వంటి మొదలైన సదుపాయాలు ఏర్పాటు కానున్నాయని కార్పొరేటర్ అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అలాగే నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయించి ఎన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సందీప్, బొమ్మల అంబేద్కర్, నీలం మల్లేశం, నీలం వినీత్ అదేవిధంగా సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాయపర్తి, మే 26, ప్రజాజ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంరాయపర్తి మండలం మైలారం గ్రామంలోముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి బోయిని చిన్న కుమార్ తండ్రి బోయిని కొమురయ్య ఆదివారం సాయంత్రం మరణించగా వారి పార్థివా దేహానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు ఎల్లస్వామి, గాడిపెల్లి రాములుముదిరాజ్ సంఘము నాయకులు బోయిని కోమారి, బోయిని కుమార్, బాధ సుధాకర్, బోయిని పెద్దులు,తదితరులు పాల్గొన్నారు.



## ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ మే : 26 (ప్రజా జ్యోతి) :**
రానున్న వర్షాకాలంలో ముంపు నివారణకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో సోమవారం అన్ని శాఖల అధికారులతో రానున్న వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణిలతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల సమయంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిధిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జి లు, కల్వర్టులు, కాజ్ వే లను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలన్నారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నదులు, కాల్వలు, చెరువుల గట్లను పరిశీలించి బలహీనం చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలిపోయిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని,రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాక పోకలకు ఇబ్బందికరంగా మారే



ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తుగానే సంసిద్ధత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉప కారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, డి వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధులు ప్రబలకుండా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామాలలో మురుగు నీటి నిలువలు లేకుండా డ్రైనేజ్ వ్యవస్థను పూటిక తీతతో పాటు పారిశుధ్యం నిర్వహణ జరగాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరపున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ ప్రతి నిధి మే 26 (ప్రజా జ్యోతి):** సోమవారాం నుండి జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు



పొందుటకు సోమవరం మొదటి విడతగా (203) మందికి మే 26 నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉదయం:9గంటల నుండి సాయంత్రం:5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ మే, 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అత్యంత వైభవంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇల్లు, ట్రాన్స్పోర్ట్ ఆర్ అండ్ బి, ఫారెస్ట్, తదితర శాఖలు శకటాలు తయారు చేయవలసిందిగా సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు




ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ. అనుజ్ అగర్వాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోరం దందా.. గుప్త నిధుల వేటా..

**- అధికార పార్టీ నాయకులు అక్రమ మొరం దందా...**

**- మండల కేంద్రంలో కొందరు నేతల ఇష్టారాజ్య ధోరణి..**

**- అధికారిక... ప్రతిపక్ష... కార్యకర్తల "బుడ్డర్ కాన్" మూలాఖత్ లతో మోరం దందా...**



**పర్వతగిరి, మే 26 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో పర్వతగిరి శివాలయం రోడ్డులో డంపింగ్ యార్డ్ పక్కన ప్రభుత్వ భూమిలో జెసిబి తో 15 ట్రాక్టర్లు పెట్టి అధికార పార్టీ నాయకులు మూడు పూవులు ఆరు కాయలుగా అక్రమ మోరం దందాకు తెరలేరు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్థానిక నేతల పేర్లు చెబుతూ మొరం దందా కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను మండల కేంద్రానికి చెందిన ఓ బుడ్డరా?న్ సమన్వయ పరుస్తూ... రాజకీయ నాయకులు అధికారులు మాకు అండదండగా ఉన్నారని బాహటంగానే అందరి ముందు వారి పేర్లను ప్రస్తావిస్తూ ఉన్నారు. స్థానిక విలేకరులు ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు ఎందుకు చేస్తున్నారని కవరేజ్ కోసం వెళ్లగా విలేకరులపై ముకుమూడి దాడికి సిద్ధమయ్యారు. మీ దిక్కున చోట చెప్పుకోండి మీ ఇష్టం ఉన్నది రాసుకోండి మొరం దందా మాత్రం ఆపేది లేదు అంటూ అధికారిక దర్పణం చూపిస్తున్నారు... గతంలో రైతుల ను పోలీస్ స్టేషన్ లో పెట్టి పొలం నుండి దారిని తీసిన ఘనులే మళ్లీ మోరం దందా మొదలుపెట్టారు. ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పుకు 1500 రూపాయలకు అమ్ముతు రైతుల పేర్లు చెబుతూ మోరం దందా కొనసాగిస్తున్నారు.

**ఓవైపు మోరం దందా... మరోవైపు గుప్తనిధుల వేటః**మోరం దందా వెనుక గుప్త నిధుల తవ్వకాలు పట్టపగలే చేస్తున్నారని స్థానికులు అంటున్నారు..పురాతనమైన గ్రామం "ప్రతాపగిరి" ప్రస్తుత "పర్వతగిరి" కాకతీయ రాజుల అనవాళ్ళు మరియు పాత దేవాలయాల గుర్తింపులు శిలా సంపదలు ఉండటంతో గుప్త నిధులు ఉంటాయని గతంలో గుప్త నిధుల వేటగాళ్లు పర్వతగిరి గుట్టల చుట్టు అనేక తవ్వకాలు చేసి క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు చాలానే ఇప్పటి అలాగే ఉన్నాయి. ఇప్పుడు... గతంలో అధికార పార్టీకి చెందిన నేతలు ప్రస్తుత నేతలు కూడా వారి పందాలోనే తవ్వకాలకు వెళ్తున్నారని మండల వ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతుంది.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్య తీసుకుని అక్రమం మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలని మొరం దందా తో పాటు గుప్తనిధుల వేట పై కూడా పూర్తి విచారణ చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు..





# కోటగుళ్లలో సరస్వతి పుష్కర భక్తుల సందడి

### తిరుగు ప్రయాణం లో స్వామివారి దర్శనం

### చివరి రోజు భారీగా తరలివచ్చిన భక్తులు

**గణపురం ప్రజాజ్యోతి మే 26:**గత 12 రోజులుగా కొనసాగుతున్న కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో కోటగుళ్లను సందర్శిస్తున్నారు. సోమవారం పుష్కరాలకు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతా నికి చెందిన భక్తులే కాకుండా ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల భక్తులు కూడా కోట గుళ్ళ ను సందర్శించారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.





# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన

### శాసనసభ్యులు గండ్ర సత్తన్న



**గణపురం ప్రజాజ్యోతి మే 26:** గణపురం మండల కేంద్రానికి చెందిన అల్లెపు హరీష్ ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ గణపురం టౌన్ ప్రెసిడెంట్ ఓరుగంటి కృష్ణ భూపాలపల్లి జిల్లాయువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్ సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య మాజీ వార్డ సభ్యులు గ్రంథం ఓధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొడుతున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

### వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతుల పడిగాపులు

### సిబ్బంది తీరుపై రైతుల నిరసన



**గణపురం ప్రజాజ్యోతి మే 26:** తమ వ్యక్తిగత పనులకు ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది విధులకు సరిగా హాజరు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు విధులకు హాజరు కావాల్సిన వ్యవసాయ శాఖ సిబ్బంది తమ వ్యక్తిగత పనులకు పరిమితమవుతున్నారని సకాలంలో కార్యాలయానికి రావడం లేదని సమయపాలన కూడా పాటించడం లేదని బాధ్యతతో పనిచేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చే రైతులు సిబ్బంది లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగితున్నారు. సిబ్బంది తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతిరోజు విధులకు హాజరయ్యేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం పై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

# పిఏసిఎస్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి బలైతున్న రైతులు

- కొనుగోలు కేంద్రాలు తగ్గింపుతో రైతుల ఇబ్బందులు

- నెలల తరబడి కొనుగోలు కేంద్రం చుట్టూ తిరుగుతున్న రైతులు - పట్టింపు లేని నిర్వాహకులు - పట్టించుకోని అధికారులు





**నర్సింహులపేట మే 26 (ప్రజా జ్యోతి):** యాసంగి పంటలు యాసరి పోతున్న రైతులు గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ రైతన్న మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండల కేంద్రంలో ని పరిధిలో గతంలో వివిధ గ్రామాలలో పిఏసిఎస్ కోపరేటివ్ బ్యాంక్ పరిధిలో ఐకెపి సెంటర్లను కొనుగోలు కేంద్రాలుగా నిర్వహిస్తూ రైతులు ధాన్యాలు కొనుగోలు చేసేవారు కానీ పిఏసిఎస్ నిర్వాహకులు యాజమాన్యం పలు గ్రామాల ఐకెపి సెంటర్లను మూసివేసి మండల కేంద్రంలో మాత్రమే పిఏసిఎస్ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని పలు గ్రామాల రైతులకు సమాచారం ఇవ్వడంతో వారు వారి వారి గ్రామాల నుండి అదనపు ఖర్చులకు వరి ధాన్యాన్ని మండల కేంద్రానికి తరలించి



పిఏసిఎస్ సెంటర్లో ఉంచగా ఒక్కసారిగా ధాన్యం నిల్వలకు పెరిగిపోవడం జరిగింది అటువంటి సమయంలో టిఏసిఎస్ నిర్వాహకులు సిబ్బంది వచ్చిన వరి ధాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన సిబ్బంది హమాలి నియమించకపోవడం అలాగే కొనుగోలు కేంద్రాలు నుండి కాంటాక్ పెట్టిన వడ్లను సమయానికి ట్రాన్స్పోర్ట్ విషయంలో మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ పూర్తిగా విఫలమయ్యా రు దీనికి కారణంగా రైతులు వారి వారి ధాన్యాన్ని సరైన సమయానికి వీరులకు తరలించలేకపోవడంతో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన వర్షాలకు దాన్యం బస్తాలు తడిసి ముద్దవ్వడం పోసిన కుప్పలు మొలకెత్తడంతో రైతులు ముఖ్యంగా కవులు దారులు నష్టపోవడం జరుగుతుంది ఇందులో భాగంగా సోమవారం పిచ్చిరాంతంగా చెందిన రైతు తన ధాన్యం పది బస్తాల మేర పూర్తిగా తడిసి మొలకెత్తడం జరిగింది తను ఎంతో కష్టపడి పండించిన పంట ఇలా నీటి పాలెం అవడంతో ఆ కవులు రైతు తన కుటుంబం అధికారుల ముందు వారి ఆవేదనను వెళ్ళవచ్చు ఈ పరిస్థితిని పరిశీలించడానికి వచ్చిన ఆర్ఐ అఖిల్ రైతుకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటానని అలాగే ఇంకా మిగిలి ఉన్న ధాన్యాన్ని వీలైనంత తొందరగా లారీలు ట్రాక్టర్లో ద్వారా మిల్లులకు తరలించే చర్యలు చేపడతామని అదనపు హమాలిని నియమిస్తామని అందుకు రైతులందరూ మాకు సహకరించాలని రైతులు సహకరిస్తే వెంటనే తగు చర్యలు ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూస్తామని అన్నారు.

# కడియం శ్రీహరి పై ఆరోపణలు చేస్తే ఊరుకోం

-దళితుల పేరు వాడుకునే నైతిక హక్కు రాజయ్యకు లేదు -దళిత కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు



**లింగాల గణపురం, మే, 26 (ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా లింగాల గణపురం మండల ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ దళిత నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాటిమాటికి దళితునీ అని చెప్పుకునే స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య దళితులకు చేసింది ఏమీ లేదంటూ పదవులు కాంట్రాక్టులు ఏవి కావాలన్నా కమిషన్లు కానుకల రూపకంగా తీసుకునే నీవు దళితుల పేరు వాడుకునే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఇకపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఉన్న దళిత మహిళ నాయకురాళ్లపై చేసిన దుర్మార్గపు చర్య ప్రజలు గమనిస్తే నే ఉన్నారని దళిత ఉద్యమ నాయకులను రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసి దళిత ద్రోహిగా నిలిచావని అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ఎంపిటిసి బి ఫామ్ అందజేసే విషయంలో ఎంత అవినీతి కి పాలు పడ్డావు నీ ప్రవర్తన మాదిగ జాతికే మచ్చ తెచ్చే రీతిలో ఉందని మాదిగలు నీ వెంట నడిచే పరిస్థితిలో లేరని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఆరోపణలు చేస్తే ఇకపై ఊరుకోమని నియోజవర్గంలో తిరుగనివ్వకుండా అడ్డుకుంటామని అన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు చిటకోరు సంపత్, కడారి కృష్ణ, షాడ మైసరాములు, పాలమాకుల అబ్బ సాయిలు, జనగామ ఉపేందర్, యాదగిరి,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రుల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా సౌర గిరి జల వికాసం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా కలెక్టరేట్, మే 26 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఇందిర సౌర గిరి జల వికాసం కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐటిడిఏ పి ఓ చిత్రా మిశ్రా, జిల్లా ఫారెస్ట్ అధికారి అనూజ్ అగర్వాల్ పాల్గొని ఇందిరా సౌర గిరి జలవికాసం పై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్వోఎఫ్ ఆర్ కింద గిరిజనులకు కేటాయించిన భూములలో సాగు చేసేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గిరిజనుల సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం అని వారు పేర్కొన్నారు. ఈ పథకం ముఖ్యంగా అటవీ హక్కుల చట్టం కింద భూములు పొందిన గిరిజన రైతులకు సాగునీరు, విద్యుత్, ఉద్యాన పంటల సాగు వంటి సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీ ఓ మాట్లాడుతూఅటవీ హక్కుల చట్టం కింద భూములు పొందిన గిరిజన రైతులు పోడు భూములపై సాగు చేసే గిరిజన రైతులను ఎంపిక చేయుటలో కమిటీ ఏర్పాటు చేసి మండల స్థాయిలో 9 మంది సభ్యులతో కూడిన కమిటీ లబ్ధి దారులను గుర్తిస్తుందని, ఈ కమిటీలో ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, అటవీ శాఖ అధికారి, ఐటీడీఏ ప్రతినిధి, స్థానిక ప్రజాప్రతినిధులు ఉంటారని వారు పేర్కొన్నారు. జిల్లాలో 212 మంది రైతులకు గాను 584 ఎకరాల భూమి ఉందని జిల్లా వ్యాప్తంగా అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించడానికి ప్రత్యేక సర్వేలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం యొక్క లక్ష్యాలు 5 హెచ్ నుండి 7.5 హెచ్ పి సామర్థ్యంతో కూడిన సౌర పంపు సెట్లు ఉచితంగా అందించడం బోరు బావులు తవ్వించడం మరియు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడం ఉద్యాన పంటల సాగుకు అవసరమైన మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి సాగు రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూతనంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమై, 2029-30 వరకు (సాచ్యురేషన్) పరి పూర్ణ స్థితిలో అమలులో ఉంటుందని, ఐదేళ్లలో రెండున్నర ( 2 1/2) ఎకరాలకు ఒక్క యూనిట్ చొప్పున తీసుకుని ఒక్కొక్క యూనిట్ కి 6 లక్షల చొప్పున జీరో సబ్సిడీ కింద మంజూరు చేయడం జరుగుతుందని ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా పొందిన రైతుల భూములకు సాగునీరు అందించడమే లక్ష్యం ఈ పథక రూపొందించడం జరిగిందని అన్నారు. పథకం అమలుకు వ్యవసాయ, ఉద్యానవన, అటవీ, నీటి పారుదల, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య డిఆర్డిఓ కౌసల్యా దేవి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిపిఓ కల్పన, ఆర్టీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సినియర్ నాయకున్ని పరామర్శించిన

**మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్**



**గణపురం ప్రజాజ్యోతి మే 26:** గణపురం మండల కేంద్రంలో గుడివాడలో కాంగ్రెస్ సినియర్ నాయకుడు సిరంగి బిక్షపతి పటేల్ గారి తల్లి సిరంగి రాధమ్మ గారు స్వర్గస్తులయ్యారు కావున వారి కుటుంబ సభ్యులను పొరమర్శించి ఓదార్చి మనోధైర్యం చెప్పిన గణపురం మండల మున్నూరుకాపు సంఘము అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ వారి వెంట తోగారు దేవేందర్ పటేల్ సిరంగి రామకృష్ణపటేల్ రిటైడ్ ఈఈ,ప్రభాకర్ పటేల్, రాజేశ్వర్ రావుపటేల్, అన్నం అనిల్ పటేల్,పటేల్,సురేష్ పటేల్,సుధాకర్ పటేల్,విడిదినేని రవి పటేల్ విద్యుత్ ఏ ఈ, శంకర్ పటేల్ పుప్పాల రామారావు పటేల్ నర్సింగం పటేల్ రామదాసు బాబు రాముణయ్య రవీందర్ రెడ్డి ల్యాదేళ్ల సమ్మయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక గెలుపు ప్రతి పక్ష నాయకుల గుండెల్లో గుబులు పుట్టించాలి

**- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్**

**కొడకండ్ల రూరల్ మే 26 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మనమందరం కలిసి కట్టుగా పని చేద్దామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం కోడకండ్ల మండలం రేగుల గ్రామంలో యూత్ కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల ఆదేశానుసారం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ పాల్గొని మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మనమందరం కలిసి కట్టుగా పని చెయ్యాలని రాజేష్ నాయక్ అన్నారు.గ్రామంలో ఉన్న యువత కాంగ్రెస్ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించి గ్రామ ప్రజలను ఏకతాటిపై వచ్చేలా చూడాలని పిలుపునిచ్చారు.ప్రజల గుండెల్లో కాంగ్రెస్ తప్ప వేరే పార్టీ కి చోటు లేకుండా గుండె పై చెవి పెట్టి విన్నా, నోటితో పలికిన కాంగ్రెస్ అనే పిలుపే రావాలన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ దమ్మేందో చూపించాలని అన్నారు.అలాగే రేవంత్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చెయ్యాలని అన్నారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ప్రజలను పిక్కుతిన్నారనని అసత్య ప్రచారాలు



చేస్తూ కాలం గడుపుతున్న బీ ఆర్ ఎస్ నాయకులకు బుద్ది చెప్పాలని ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గర్జన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టించే విధంగా ఉండాలన్నారు.ప్రతి గ్రామంపై కాంగ్రెస్ విజయం ఒక చరిత్ర కావాలన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ ,గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, అనిల్ ,రెడ్డి జంపయ్య, సైదులు ,ప్రవీణ్, గణేష్ ,అశోక్, సంపత్ ,రఘు ,అన్వేష్ ,వెంకన్న ,ఎల్లయ్య ,వెంకటాచారి, దేవేందర్ ,సతీష్, ఇంద్ర రెడ్డి, రమేష్, వంశి ,నరసింహ, శ్రీను ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి: ఎమ్మెల్యే కోరం కనకయ్య

**పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే**

**కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను అందజేసి రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందజేసిన**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య ,సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్**

**గార్ల, మే 26(ప్రజా జ్యోతి):** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గార్ల సొసైటీ కార్యాలయంలో గార్ల మండలం లోని వివిధ గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కనకయ్య పంపిణీ చేయగా,అదే కార్యాలయం లో గార్ల సొసైటీ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ చేత పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందజేశారు.గార్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు.ఈ



కార్యక్రమం లో ఎమ్మార్వో ,ఎంపీడీవో తదితర అధికారులు పాల్గొన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ లకి లైసెన్స్ తప్పనిసరి, ఏవో గంగా జమున

**శాయంపేట మే 26 ప్రజా జ్యోతి:** ఫర్టిలైజర్ షాపులకి లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని ఏవో గంగా జమున ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. సోమవారం మండలంలో ఉన్నటువంటి విత్తన,ఎరువుల మరియు పురుగుమందుల డీలర్లకి వ్యవసాయ శాఖ ఏవో గంగాజీనా మరియు స్థానిక ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సీజన్ దృష్టిలో పెట్టుకొని ఫర్టిలైజర్ షాపుల్లో రైతులకు కనబడేలా లైసెన్స్ పత్రాన్ని ఉంచాలి అన్నారు. విత్తనాలు గాని ఎరువులు గాని మరియు పురుగుమందులు అమ్మకం చేయరాదు అన్నారు. డీలర్ యొక్క షాపు పేరు ఇంటి నంబరు మరియు ఇతర వివరాలు పెయింటింగ్ తో రాయించాలి అన్నారు.స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు బుక్కులపై వ్యవసాయ అధికారితో సర్టిపై చేయించుకోవాలి అన్నారు. డీలర్లు తప్పనిసరిగా విధిగా రైతు కొనుగోలు చేసిన సరుకులకు బిల్లులు లేదా రసీదులు ఇవ్వాలి అన్నారు. బిల్లులపై తప్పనిసరిగా డీలర్ యొక్క లైసెన్స్ నెంబర్ వేయాలి స్టాక్ రిజిస్టర్ లో కంపెనీల వారీగా స్టాకు నమోదు చేసుకోవాలి , కంపెనీల నుండి వచ్చే సరుకులను ఇన్వాయిస్ లేనిదే అమ్మకాల స్థలంలో లేదా గోదాముల్లో దించుకోరాదు, అన్నారు. బిల్లు మరియు డీసీలు లేనిదే స్టాక్ సరఫరా చేయరాదు. స్టాక్ బోర్డు అందరికీ కనిపించే విధంగా ఎదురుగా పెట్టాలి అన్నారు.రోజు వారి నిల్వల వివరాలు స్టాక్ బోర్డుపై రాయాలి బ్లాక్ మార్కెటింగ్ అమ్మినచో లైసెన్స్ రద్దు



చేయడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లో పేర్కొన్న గోడౌన్ లో మాత్రమే సరుకులను నిల్వ చేయాలి. లేనిచో అనధికారికంగా పేర్కొని స్వాధీనం చేసుకోవడం లేదా సీజ్ చేయడం జరుగుతుంది అన్నారు . సరుకులు లెక్కపెట్టే విధంగా నిల్వ చేయాలి. తమ యొక్క లైసెన్స్ గడువు మీరు నట్లయితే ఎటువంటి అమ్మకాలు జరపరాదు. డీలర్లు సరుకులకు ప్యాకెట్ రూపంలో మాత్రమే అమ్మకం చేయాలి లూజుగా అమ్మకం జరపరాదు అన్నారు.లైసెన్స్ లో పొందుపరిచిన కంపెనీల సరుకులు మాత్రమే అమ్మకం చేయాలి. లైసెన్స్ లో పేర్కొన్న అడ్రస్ లో మాత్రమే అమ్మకం కానీ నిల్వలు కానీ చేయాలి డీలర్లు చట్టంలో పొందుపరిచిన విధంగా రికార్డు రిజిస్టర్లు బిల్లులు విధిగా పాటించాలి అన్నారు. ఈ అంశాలు పాటించని యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి కడియం శ్రీహరి అని మండిపడ్డ

**మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**



**లింగాల గణపురం, మే, 26 (ప్రజాజ్యోతి):** లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మీడియ సమావేశం ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ నేను రాజయ్య మాదిగ అనే చెప్పుకునే ధైర్యం ఉంది మీకు కడియం బైండ్ల అని చెప్పే దమ్ముందా కడియం శ్రీహరి మాదిగల అస్తిత్వం కోసం మాదిగల ఎదుగుదల కోసం ఒక్క రోజు కూడా పోరాడిన చరిత్ర లేదు మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం సిగ్గుచేటుఈ రోజు ఉప ఎన్నికల భయంతో ఎక్కడ మాదిగలందరు ఒకటవుతారో అని,దళితుల మధ్యలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు40 యేళ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదు అని మాట్లాడి,ఈ రోజు నీ బిడ్డ రాజకీయ భవిష్యత్ కోసం అదే కాంగ్రెస్ పార్టీలోకి సిగ్గు లేకుండా పోయావునా రాజకీయ గురువు వైయస్ రాజశేఖరరెడ్డి,నా రాజకీయ దేవుడు కేసీఆర్ నీ రాజకీయ గురువు ఎవరో చెప్పు,నిన్ను మొదటి సారి ఎమ్మెల్యే చేసిన ఎన్ టీ రామారావుపై పై చెప్పులు వేశావు, తరువాత నీకు అనేక పదవులు ఇచ్చిన చంద్రబాబు ను వెన్నుపోటు పొడిచావు,అటు తరువాత నిన్ను ఉప ముఖ్యమంత్రి చేసిన కేసిఆర్ ని మోసం చేశావు 1994 నుండి 2004 వరకు మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ శాఖ అధికారులతో కోట్లు విలువ చేసే ఇళ్లు కట్టించుకున్నావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్ని జిల్లాల డి ఈ ఓ ల మార్పుకు ఒక్కొకరి దగ్గర 2 కోట్లు తీసుకున్న చరిత్ర, సోషల్ వెల్ఫేర్ మత్రిగా ఉన్నప్పుడు అందులో కూడా అవినీతి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ , మాజీ దిశా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, ఎదునూరి వీరన్న, మబ్బు కరుణాకర్, శ్రీహరి, విష్ణు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగ నృత్య కళాకారుని స్వప్నకు నివాళులు

**పాలకుర్తి, మే 26 (ప్రజాజ్యోతి) :** ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఉద్యమ నిరుద్యోగ పాలమూరు నృత్యకళాకారిని నట్టల స్వప్నకు సోమవారం ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ



జిల్లా తెలంగాణ కళావేదిక ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షుడు గుగ్గిల్ల ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగం కోసం గత 12 సంవత్సరాలుగా ఎదురుచూసి చివరకు ఆత్మహత్య చేసుకున్న ఉద్యమ నిరుద్యోగ పాలమూరు నృత్య కళాకారిని నట్టల స్వప్నకు ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ అనుపోజు వెంకటేశం, దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ కుమార్, గజవెల్లి ప్రతాప్ ల ఆదేశాల మేరకు రాజీవ్ చౌరస్తాలో స్వప్నకు నివాళు లు అర్పించడం జరిగిందని గత ప్రభుత్వం కేవలం 550 మంది కళాకారులకు మాత్రమే సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించారని, తెలిపారు. ఈ ప్రభుత్వం లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇలాంటి ఆత్మహత్యలు జరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా తెలంగాణ కళావేదిక ఉద్యమ నిరుద్యోగ కళాకారులు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల రమేష్, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు దప్పు సోమన్న , తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి దప్పు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలలో సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందిపడ్డారు

**విశ్వహిందూ పరిషత్ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణగౌడ్**



**టేకుమట్ల మే 26 ప్రజాజ్యోతి న్యూస్:** భారతదేశ దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో జరిగిన పుష్కరాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు కూడా వస్తారని,రద్దీకి తగ్గ ఏర్పాట్లు చేయకపోవడంతో, చాలామంది భక్తులు సరస్వతి పుష్కరాలలో పుణ్య స్నానం ఆచరించకుండా ఇబ్బంది పడ్డారని విశ్వహిందూ పరిషత్ టేకుమట్ల మండల ప్రధానకార్యదర్శి నేరెళ్ల రామకృష్ణగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కర స్నానానికి ఉదయం వెళితే రాత్రి వరకు కూడా స్థానాల ఘట్టానికి చేరుకోలేకపోయారు. లక్షల మంది భక్తులు రోడ్లపై తిండి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ స్థలం విశాలంగా ఏర్పాటు చేయకపోవడంతో దూర ప్రాంతాల వారు ప్రతిరోజు ట్రాఫిక్ లో గంటల తరబడి ఉండిపోవడం,రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం, కాళేశ్వరం అసౌకర్యాలను వివిధ మీడియా సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న భక్తులు, కాళేశ్వరంలో ఇబ్బందులు పడడం తప్పదనే భయంతో పుష్కర స్నానం ఆచరించాలని ఉన్న, ఇక్కడి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చాలా మంది పుష్కర స్నానం ఆచరించలేదన్నారు. భారతదేశంలో ప్రయాగ్ రాజ్ లో ఉన్న త్రివేణి సంగమం తర్వాత అత్యంతప్రసిద్ధిగాంచిన కాళేశ్వర త్రివేణి సంగమంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు కుంభమేళాకు వెళ్లలేని వారు కూడా వస్తారని, దక్షిణ భారతదేశంలో జరుగుతున్న ఏకైక పుష్కరాలు,ఒకే ఘాటు ఉన్న పుష్కరాలకు ఎంతమంది వస్తారో అంచనా వేయడంలో ప్రభుత్వం అధికారులు విఫలమయ్యారన్నారు. ముందు చూపుతో తగిన ఏర్పాట్లు చేస్తే ఈ పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులు వచ్చి పుణ్య స్నానం ఆచరించడంతోపాటు కాళేశ్వర,ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని తరించేవారు.ప్రభుత్వం,అధికారుల సమన్వయ లోపం భక్తుల ను తీవ్ర అసహనానికి గురి చేసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చూడాలన్నారు.

# ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజులను కలిసిన దివ్యాంగులు





**వరంగల్ సిటీ, మే26 (ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా దివ్యంగ నాయకులు ఆదివారం వరంగల్ ఎంపీ కడియం కావ్య మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు లను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎండి అజీమ్ మాట్లాడుతూ దివ్యాంగుల ఓటు బ్యాంకును గుర్తించి దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, అదేవిధంగా దివ్యాంగులకు నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దివ్యాంగులకు ట్రైన్ రాయితీ పాసులో అనేక ఇబ్బందులు ఉన్నాయి. వీటిని పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. దివ్యాంగులకు ఇచ్చే ఆసరా పెన్షన్ ను వెంటనే 6000 రూపాయలకు పెంచాలని, దివ్యాంగులకు సంబంధించిన అన్ని ఆఫీసు లను వెంటనే వేరు చేయాలని అన్నారు. జిల్లాలోని దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఇట్టి విషయంలో ఎంపీ కడియం కావ్య వెంటనే స్పందించి ట్రైన్ పాసుల విషయం గూర్చి వెంటనే సమస్య పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దివ్యాంగుల సమస్యలపై చురుగ్గా పనిచేస్తున్న దివ్యాంగులకు తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీనికిగాను వారికి దివ్యాంగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు చెదలవాడ లక్ష్మీనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, మరియు మండల అధ్యక్షులు మందపురి అశోక్, ఆకులపల్లి రమేష్, దేవర రాజు, అమరరాజు స్వామి, బర్ల జనార్ధన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# యువతరం కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావాలి

**- సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బిరెడ్డి సాంబశివ**




**మరిపెడ,మే26(ప్రజాజ్యోతి):** నేడు దేశంలో పాలకులు మత ఛాందసవాదం రాజకీయాలు కొనసాగుతున్న సందర్భంలో ఈ సంకష్టమైన రాజకీయ పరిస్థితులను ఎదిరించ టానికి యువతరం రాజకీయాల్లోకి రావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బిరెడ్డి సాంబశివ అన్నారు.జిల్లా రాజకీయ తరగతుల్లో భాగంగా సోమవారం రెండో రోజు భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర,గత పోరాటాల అనుభవాలు అనే అంశంపై క్లాసు బోధించారు.జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అభివృద్ధి కోసం పోటీ పడుతుండగా మనదేశంలో కులాలు,మతాలు ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి పబ్బం గడుపుకుంటున్నారని పాలకుల విధానాలపై మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయి యువత ఉగ్రవాదం వైపు అడుగులు వేస్తున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఆకలి దరిద్రం పేదరికం అంటరానితనం అసమానతలుఎదుర్కొంటున్న యువత గత్యంతరంలేని పరిస్థితులలో చెడుదోవపడుతున్న పరిస్థితులునెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదనంత పెట్టుబడి దారులకు భూస్వాములకు దరతత్వం చేస్తున్న పాలకులు ప్రజల సమస్యలను పరిష్క రించలేక పోతున్నాయన వివరించారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొంతమేరకు ఉద్యోగాలు భర్తీ చేసిన,బయ్యారం లాంటి ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు.రానున్న కాలంలో కమ్యూనిస్టు ఉద్యమాలు పెద్ద ఎత్తున ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గుణగంటి రాజన్న,సూర్నపుసోమయ్య, కుంట ఉపేం దర్, కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకురాలు కందనూరి కవిత,గార్ల మండల కార్యదర్శి అలువాల సత్యవతి,మరిపెడమండలకార్యదర్శిమధుసూదన్,బాణాలరాజన్న, దుండి వీరన్న,జిన్నాలచ్చయ్య, బోడపట్లరాజశేఖర్,కొండ ఉప్పలయ్య, కందాల రమేష్,దొంతు మమత, పాల్గొన్నారు.

## టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



**శాయంపేట మే 26 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షులు సామల మధుసూదన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్ల పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. రాజ్ కుమార్ పద్మశాలి కులబాంధవులకు ఎన్నో సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా రెండవసారి మారగాని బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక



**మరిపెడ,మే26(ప్రజాజ్యోతి):** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోమరిపెడ మండలం ఐదవ మహాసభ జరగగా మరిపెడ మండలంలోని నీలి కుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణ ఉన్నంత విద్యావంతుడైన మొదటి నుండి వామపక్ష విద్యార్థి సంఘ నాయకుడిగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసి బాలకృష్ణ నూ గుర్తించి సిపిఐ పార్టీ మరిపెడ మండలం కార్యదర్శిగా బాధ్యతలను నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషిచేసిన బాలకృష్ణని తిరిగి 5వ మండల మహాసభలో రెండవసారి సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై కార్మిక శ్రామిక బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరిపెడ మండలంలో పార్టీ సూచించిన విధంగా నిరంతరం పోరాటాలు కొనసాగిస్తానని తెలియజేశారు. ఈ ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథికి జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కి,సిపిఐ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.

**రాయపర్తి ,మే 26, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రం లోనీ జెడ్పీహెచ్ఎస్ మరియు ఎమ్మార్పీఎస్ రాయపర్తి లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు,డ్వాక్రా గ్రూప్ మహిళలు ల తో సోమవారం పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమము లో పాఠశాల విద్యార్థుల నమోదు శాతం పెంచుట గురించి చర్చించ నైనది. ఎమ్మార్పీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నమోదు శాతం పెంపొందించుటకు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమము లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ వి బి శర్మ, ఎంపీపీఎస్రాయపర్తిప్రధానోపాధ్యాయులుసతీష్ఉపాధ్యాయులురోజారాణి ,ఉప్పలయ్య,నర్సింహులు, యోగశ్రీ,ఉమాదేవి, శోభా ఎంపీపీ ఎస్ రాయపర్తి,ఉపాధ్యాయులు వివేక్,లక్ష్మీ,స్వాతి, నరేష్,శ్రీదేవి, సాహిస్త బేగం, రాధ సి అర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికపోరాటాల బలోపేతానికి టియుసిఐ మహాసభలు



తొర్రూరు, మే 26 ( ప్రజా జ్యోతి ) :

పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలకు వివిధ వర్గాల కార్మిక వర్గాన్ని సిద్ధం చేయడానికి టియుసిఐ కృషి చేస్తుందని ఆ యూనియన్ తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య అన్నారు. జూన్ 4న తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరగనున్న టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభల కరపత్రాన్ని సోమవారం తొర్రూర్ బస్సు స్టాండ్ ఎదురుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వర్గాల కార్మికులు కనీసం చైతన్యం లేకుండా వివిధ రకాలుగా శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. నూతన లేబర్ కోడ్స్ వల్ల కోట్లాదిమంది సంఘటిత, సంఘటిత కార్మికులు హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ రాష్ట్ర%శీ% లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు తీసుకొస్తున్న పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు దోపిడి దారులకు అనుకుల విధానాలపై కార్మికుల చైతన్యపర్చటానికి జూన్ 4న తొర్రురు లో జిల్లా మహాసభలలో చర్చించనున్నామని అన్నారు. తగిన విధి విధానాలను రూపొందించనున్నామని ఆయన తెలిపారు. సుమారు15 రంగాలకు చెందిన కార్మికులు 16 మండలాల నుండి హాజరుకానున్నారని పుల్లయ్య తెలిపారు. ఈ మహాసభలలో టీయుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం,రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. రామయ్య, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి , బిళ్ళకంటి సూర్యం తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటి యు సి ఐ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, తొర్రూర్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి, ఉపాధ్యక్షులు మాచర్ల మురళి, గుగులోతు బాలు , శ్రీరాములు ,శంకర్ ,వెంకన్న శేఖర్ ,సురేష్, రాము ,లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపు



దేవరుప్పుల మే 26, (ప్రజాజ్యోతి):-

నేటి నుంచి 30 తారీఖు వరకు సిపిఐ(ఎం)పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను మండల కేంద్రంలోని ఏల నిలయంలో నిర్వహించనున్నట్లు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ తరగతుల కరపత్రమును విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ఎత్తుగడ రాజకీయాలపై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ(ఎం) అని అన్నారు. ప్రజలు ప్రభుత్వాల అవలంబించే ధోరణి ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రానున్న రోజులలో ఎన్డీఏ ప్రభుత్వంకు సరైన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. నేటి నుంచి మండల కేంద్రంలో జరిగే పార్టీ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్, రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి నాయకులు చింత మైసయ్య ,గోసంగి శంకరయ్య, శీను, సారయ్య, చంద్రమౌళి, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్

బయ్యారం,,మే 26. ప్రజా జ్యోతి:

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గంధంపల్లి - కొత్తపేట పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పర్యటించారు.డిప్యూటీ సిఎమ్ మల్లు భట్టి విక్రమార్క బయ్యారం మండలంలో పర్యటించిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ కు ఇచ్చిన మాట ప్రకారం ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతు ఈ సంవత్సరం రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు త్వరగా వచ్చే సూచన ఉన్నందున ట్యాంక్ బండ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్



నాయక్,సొసైటీ డైరెక్టర్ సీతారాం రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్,పుల్లూరి బాలరాజు,భూక్య సతీష్,నిమ్మగడ్డ శివ, అన్నపూర్ణ, దారం రఘుపతి, భగవాన్, పసుపులేటి సతీష్, అంకర్ల రాంబాబు, మురళి,శీను తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని, కల్తీ ,విత్తనాలను, ఎరువులను విక్రయించినచో డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం

## - రైతులు కొనుగోలు చేయరాదు - ఏడిఏ పిటిఎల్ విజయభాస్కర్,-ఏఓపిటిఎల్ రంజిత్

రాయపర్తి, మే 26 ,ప్రజాజ్యోతి.

రాయపర్తి మండలం లోని రాయపర్తి, కొండూరు, మైలారం,కాట్రపల్లి గ్రామాలలో ఏ డి ఏ.పీ.టి.ఎల్ విజయ భాస్కర్ , ఏ ఓ పి.టి.ఎల్. రంజిత్ , మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం సోమవారం సీడ్, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి నాణ్యత లేని, కల్తీ విత్తనాలు అమ్మినచో సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.డీలర్స్ అందరు కూడా వారి యొక్క లైసెన్సులు మరియు విత్తనాల యొక్క గడువు తేదీలు అయిపోయిన వాటిని అమ్మకూడదు, అలాగే డీలర్స్ విత్తన స్టాక్ బోర్డులు మరియు ధరల పట్టికలు విత్తనం కొన్న రైతుల వివరాలు సంబంధించిన రిజిస్టర్లు అన్నీ కూడా మండల వ్యవసాయ అధికారి ద్వారా సంతకం చేయించుకోవాలి. రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే మేలైన రకాలను ఇవ్వాలి. డీలర్ల యొక్క సెల్ పాయింట్ మరియు స్టోరేజ్ పాయింట్ వివరాలన్నీ కూడా తప్పనిసరిగా వారి యొక్క షాప్ ముందు ఉంచాలి అన్నారు.బి. టి.-3 విత్తనాలను కొనుగోలు చేయరాదు ప్రభుత్వ అనుమతి లేదు ఈ విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది.నాణ్యమైన విత్తనాలను రైతులు ఎన్నుకోవాలి.లూసుగా ఉన్న మరియు తెల్ల గుడ్డ సంచులలో ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేయరాదు.తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలి అన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. అలాగే రసీదులో పూర్తి వివరాలు ఉండాలి.విత్తన ప్యాకెట్ మరియు బిల్లును వంటకాలం పూర్తయ్యే వరకు



భద్రపరుచుకోవాలి.వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి.వ్యవసాయ శాఖకు తెలిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.ప్యాకెట్ పై ఉన్న రేటు కంటే అధిక రేటుకు ఎవరైనా అమ్మినచో వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలి అన్నారు.విత్తన కవర్ పై ఉండవలసినవి- విత్తనం పేరు, రకం ఎక్స్పైరీ డేట్, ప్లాట్ నెంబర్, జి. ఈ . ఈ సి నెంబర్ ఉండాలి.ఈ తనిఖీ లో భాగంగా కొండూరు లోని శ్రీ రాజా రాజేశ్వర ఏజెన్సీస్ దుకాణం లో బిల్ బుక్ ,స్టాక్ రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చేయకపోవడం వల్లన వారి దగ్గర ఉన్న 350 పత్తి విత్తనాల ప్యాకెట్లును,(ధర రూ. 3,15,000/ ) విక్రయాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ నోటీసు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సాయి, క్రాంతి,మనస్విని పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసాన్ని తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు

## - సిబిల్ స్కోర్ అవసరం లేదంటున్న ఉపముఖ్యమంత్రి..- సిబిల్ స్కోర్ అవసరం అంటున్న బ్యాంకర్లు

## - రాజీవ్ యువ వికాసం సామాన్యుడికి అందేలా చుడండి- అడ్వకెట్ ఎర్ర రమేష్

మల్లాపూర్ మే 26,ప్రజాజ్యోతి:

రాజీవ్ యువ వికాసానికి గత మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్వ్యూలలో సిబిల్ స్కోర్ లేని అభ్యర్థులను రిజెక్ట్ చేస్తున్నట్లు మండల పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై లిస్టులో పేర్లను చూపించిన అధికారులు సోమవారం సిబిల్ స్కోర్ లేకున్నా కానీ ఇంటర్వ్యూలను నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పిన మాటను పెడచెవిన పెట్టి సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసం వస్తుందనే మాటలను తిరగరాసే విధంగా ఇంటర్వ్యూలను నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిబిల్ స్కోర్ లేని వ్యక్తులను రిజెక్ట్ లిస్టులో చూపించాలని నోటీస్ బోర్డ్ పై వారి పేర్లను పెట్టాలని చెప్పారని వారి పేర్లను నోటీసు బోర్డుపై పెట్టినట్లుగా మండల ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి తెలపడం విడ్డూరంగా ఉంది. సోమవారం కెనరా బ్యాంక్ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలో సంబంధిత గ్రామాల సభ్యులు సిబిల్ స్కోర్ లేకుండానే ఇంటర్వ్యూలో పాల్గొనడం గమనర్హంగా మిగిలింది. మూడు రోజుల నుండి జరుగుతున్న ఇంటర్వ్యూలో సిబిల్ స్కోర్ లేని వ్యక్తులను మళ్లీ ఇంటర్వ్యూ చేస్తారా అని అడ్వకేట్ ఎర్ర రమేష్ ఎంపిడివో నీ అడగగా ఇంటర్వ్యూ ఉంటుంది అని ఎంపీడీవో అనడం వారు చేసిన తప్పిదానికి అద్దం పట్టినట్లుగా కనిపిస్తుంది. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసాన్ని నీరుగార్చే విధంగా మండల అధికారులు చేపట్టిన చర్యలు అద్దం పడుతున్నాయి. అంతేకాకుండా కొంతమంది పేర్లు రాజీవ్ యువ వికాసానికి మండలంలో ఫైనల్ అయ్యాయి అనే వదంతులు వినిపిస్తున్నాయి.